పేదల నడ్డి విరుస్తున్న కేంద్రం

ఆకులమైలారంలో కరపత్రాలను విడుదల చేస్తున్న రైతు సంఘం నాయకులు

కందుకూరు.ఫిబ్రవరి 3 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదల నడ్డివిరుస్తుందని రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు రాంచందర్ తెలిపారు. మండల పరిధిలోని ఆకులమైలారం గ్రామంలో ఈ నెల 16న జరిగే గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేండ్లు గడిచిన ధరల నియంత్రణలో విఫలమైందని తెలిపారు. మోదీ అధికారంలోకి రాక ముందు రూ.48లు ఉన్న డీజిల్ రూ.98లకు పెంచిందని, రూ.400లు ఉన్న వంట గ్యాస్‌ను రూ.1200లకు పెంచిందని, రూ.60 ఉన్న పెట్రోల్ ధరను రూ.108 లకు పెంచినట్లు తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తుందన్నారు. కార్మిక, కర్షకులు జీవించడానికి ఇబ్బందిగా మారినట్లు చెప్పారు. దేశ ఆర్థిక పరిస్థితిని దెబ్బతీస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక రాష్ట్ర కమిటీ సభ్యులు అంకగాళ్ల కుమార్, నాయకులు నోముల శ్రీరాములు, కాళిదాస్, మహేందర్, జంగయ్య, శివయ్య, ఐలయ్య, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు పాల్గొన్నారు.

ఎంబీసీ కార్పొరేషన్‌కు చట్టబద్ధ హోదా కల్పించాలి

పగడాల ఎల్లన్న

ఆర్కేపురం, ఫిబ్రవరి 3 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎంబీసీ సంక్షేమ కార్పొరేషన్‌కు చట్టబద్ధమైన హోదా కల్పించాలని ఎంబీసీ రాష్ట్ర యూత్ అధ్యక్షుడు పగడాల ఎల్లన్న, ప్రధాన కార్యదర్శి బేకం వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆర్కేపురం డివిజన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపడుతున్నట్లు ప్రకటించడం హర్షణీయమని, దీనిని వేగవంతంగా పూర్తి చేసి కులాల వారీగా నిధులు కేటాయించి ఖర్చు చేస్తే బాగుంటుందన్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో కులగణన ప్రారంభమైందని, 50 లక్షలకు పైగా బీసీ కుటుంబాల గణన నిర్వహించారని తెలిపారు. కులగణనకు చట్టబద్ధత కల్పిస్తేనే బడుగు బలహీనవర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయన్నారు. అణగారిన వర్గాల స్ఫూర్తిప్రదాత మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహాన్ని అసెంబ్లీ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని కోరారు.

కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త

ఐవీఎఫ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ

మన్సూరాబాద్, ఫిబ్రవరి 3: అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) ఆధ్వర్యంలో నాగోల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శనివారం ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త చేతులమీదుగా ఇద్దరు పేద మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేద మహిళల సంక్షేమం కోసం ఐవీఎఫ్ పాటు పడుతుందని తెలిపారు. నిరుపేదలైన ఇద్దరు మహిళల జీవనోపాధి కోసం కుట్టు మిషన్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వందలాది కుటుంబాలకు ఐవీఎఫ్ ఆధ్వర్యంలో జీవనోపాధి కల్పిండమే కాకుండా నిత్యావసర సరుకులను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ మహిళా విభాగం ప్రధానకార్యదర్శి మంజుల, సభ్యులు గీత, సీత, కాచం సుష్మ, జగతి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ కోతలు

సైదాబాద్, ఫిబ్రవరి 3 : విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డివిజన్ డీఈ హనుమంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ తీగలగూడ ఫీడర్ పరిధిలో ఉదయం 9: 30 గంటల నుంచి 11: 30 గంటల వరకు, 11కేవీ శివాలయం ఫీడర్ పరిధిలోఉదయం11: 30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11కేవీ మిల్క్ బూత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా ఫీడర్ల పరిధిలోని ప్రాంతాలతో పాటు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నటు ఆయన పేర్కొన్నారు.

పార్కుల అభివృద్ధికి కృషి



పార్కు ప్రహరీ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సుజాత

వనస్థలిపురం, ఫిబ్రవరి 3 : డివిజన్‌లోని పార్కుల అభివృద్ధికి కృషి చేస్తామని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత అన్నారు. బీమానగర్ కాలనీలో రూ.13లక్షలతో నిర్మిస్తున్న పార్కు ప్రహరీ పనులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ప్రజాధనం వృథా కాకుండా పనులు నిర్వహిస్తున్నామన్నారు. పార్కులు ఆరోగ్యాన్ని, ఆహ్లాదాన్ని పంచుతాయన్నారు. పార్కులను పరిరక్షించుకోవాలని సూచించారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా, నరసింహారెడ్డి, నరేశ్, వెంకట్‌గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మమత తదితరులు పాల్గొన్నారు.

సీఐ మక్బూల్ జానీకి సత్కారం

కందుకూరు. ఫిబ్రవరి 3 : కందుకూరు పోలీస్‌స్టేషన్ సీఐగా బాధ్యతలను స్వీకరించిన మక్బూల్ జానీని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు శనివారం ఆయనకు శుభాకాంక్షలు చెప్పి శాలువాతో సన్మానించారు. ధర్మసమాజ్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి గుడ్రపల్లి అమరేందర్, మండల ఇన్‌చార్జి భాస్కర్, ప్రవీణ్, మహిపాల్, అశోక్ ఉన్నారు.

కోతాల్వ్ చెరువు తండాలో ఉన్న శ్మశాన వాటికలో బోరు వేయించిన ఎంపీపీ సునీత ఆంధ్యానాయక్

శ్మశాన వాటికలో బోరు వేయించిన ఎంపీపీ

బడంగ్‌పేట, ఫిబ్రవరి3: తెలంగాణ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో శ్మశాన వాటికలను అభివృద్ధి చేసిందని మహేశ్వరం ఎంపీపీ సునీతా ఆంధ్యానాయక్ అన్నారు. మహేశ్వరం మండల పరిధిలోని కోత్వాల్ చెరువు తండా శ్మశాన వాటికలో మండల పరిషత్ నిధుల నుంచి బోరు వేయించారు. మహేశ్వరం మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో ఉన్న శ్మశాన వాటికలలో నీళ్ల సమస్య లేకుండా చూస్తామన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో గ్రామాలలో వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు..నర్సరీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ భద్రునాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, గోపాల్ నాయక్, రవి,రవీందర్ రెడ్యా నాయక్, సూర్య లాలు నాయక్, శంకర్ నాయక్, రాజు నాయక్, దేవా, శివ, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలకు ప్రత్యేక అధికారుల కేటాయింపు

కందుకూరు. ఫిబ్రవరి 3: సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో ప్రత్యేక అధికారులను నియమించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట్‌రాములు తెలిపారు. దీంతో మండలంలో నూతన పాలన కొనసాగుతుందని వివరించారు. గ్రామాలకు కేటాయించిన అధికారులు బాధ్యతలు తీసుకున్నట్లు ఆయన వివరించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరు శశాంక్ ఆదేశాల మేరకు పంచాయతీలకు కేటాయించిన అధికారులను ఆయన ప్రకటించారు. నేదునూరు పంచాయతీకి లావణ్య, మీర్‌ఖాన్‌పేట్, సార్లరావులపల్లి, బేగరికంచ, ఆకులమైలారలం గ్రామాలకు సతీశ్, గుమ్మడవెల్లి, కొలనుగూడ పంచాయతీలకు ప్రణీత్, కందుకూరు, కొత్తగూడ, దెబ్బడగూడ పంచాయతీలకు వెంకట్‌రాములు, లేమూరు, అగర్‌మియాగూడ, సరస్వతిగూడ పంచాయతీలకు సంధ్యారాణి, గూడూరు, అన్నోజిగూడ, కటికపల్లి గ్రామాలకు శ్రీహరి, జైత్వారం, బాచుపల్లి, కొత్తూరు పంచాయతీలకు ఖాజా అబిదుద్దీన్, ముచ్చర్ల, సాయిరెడ్డిగూడ, దాసర్లపల్లి, దాసర్లపల్లి తండా పంచాయతీలకు రేవతి, పులిమామిడి, దావూద్‌గూడ తండా, పెద్దమ్మ తండా పంచాయతీలకు జగన్‌మోహన్‌రెడ్డి, చిప్పలపల్లి, మురళీనగర్, దన్నారం గ్రామాలకు తాజుద్దీన్, రాచులూరు, బేగంపేట, బైరాగిగూడ గ్రామాలకు గోపాల్, తిమ్మాపూరు, మాదాపూరు, జబ్బారుగూడ పంచాయతీలకు షాహిన్ షేక్‌లను ప్రత్యేక అధికారులుగా కొనసాగుతారని తెలిపారు.

ఉపాధ్యాయులైన విద్యార్థులతో టీచర్లు

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

కందుకూరు. ఫిబ్రవరి 3 : మండల పరిధిలోని గూడూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఒక రోజు తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. మండల విద్యాధికారిగా శ్రీజ, ప్రధానోపాధ్యాయులుగా హరిప్రియ, తహసీల్దార్‌గా ఉష వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతో బాగా చదివి భవిష్యత్‌లో మంచి పేరు ప్రఖ్యాతలను తెచ్చుకోవాలని కోరారు. విద్యాబోధన చేసిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయూబ్, మృళిని, వెంకటేశం, ఎండీ బషీర్, శ్రీదేవి, ఓంకార్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వెంకట అభిరామ్‌కు అభినందనలు

హయత్‌నగర్, ఫిబ్రవరి 3 : న్యాయవాది ఎన్.వి.రమణ రావు కుమారుడు వెంకట అభిరామ్‌ను హయత్‌నగర్ 14వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ సల్మా ఫాతిమా సన్మానించినట్లు తెలిపారు. రాజస్థాన్‌లో నిర్వహించిన జాతీయ సీనియర్ తైక్వాండో చాంపియన్‌షిప్‌లో బంగారు పతకాన్ని సాధించినందుకు మేజిస్ట్రేట్ సల్మా ఫాతిమా, ఎంఎల్ఎస్ఏ, హయత్‌నగర్ బార్ అడ్వకేట్లు హయత్‌నగర్ కోర్టు ఆవరణలో శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, ఏజీపీ నార్లకంటి సత్యనారాయణ, వంశీకృష్ణ, రామ్మోహన్, ప్రవీణ్‌కుమార్, శివ, శంకరయ్య, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కాలనీ వాసుల సమస్యలు పరిష్కరిస్తా

సైదాబాద్, ఫిబ్రవరి 3: సైదాబాద్ డివిజన్ పరిధిలోని మాధవ నగర్ కాలనీ, ఎల్ఐసీ కాలనీ, న్యూ సైదాబాద్ కాలనీల్లో డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బందితో కలిసి శనివారం పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న పారిశుధ్య, మ్యాన్‌హోళ్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసుల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ జవాన్ నర్సింగ్ రావు, ఫైజల్, కాలనీవాసులు బిందు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్‌నగర్, సాయిప్రియ కాలనీల్లో భూగర్భడ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజు

అభివృద్ధి పనులు చేపట్టడమే లక్ష్యం

కాప్రా, ఫిబ్రవరి 3 : కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను చేపట్టడమే లక్ష్యమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం కాప్రా డివిజన్ సాయిప్రియ కాలనీ, శ్రీరామ్‌నగర్ కాలనీల్లో రూ.13.5లక్షలతో చేపట్టే భూగర్భ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ స్వర్ణరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆయా కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, నీటి సరఫరా పైపులైన్ పనులను చేపట్టి పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రోహిత్, బీఆర్ఎస్ నాయకులు కొప్పులకుమార్, ఎన్. మహేశ్, కాలనీ ప్రతినిధులు నరసింహారెడ్డి, ఎంవీడీ ప్రసాద్, శేషావతారం, శ్రీహరి, కల్యాణ్, పీటర్, పవన్ పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ఓల్డ్‌కాప్రా నుంచి డాబాగార్డెన్స్ వరకు కాప్రా నాలా మీదుగా రూ.27లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు శనివారం పరిశీలించారు. రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఎవరికీ ఇబ్బందులు కలుగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఏఈఈ అభిషేక్‌కు సూచించారు. రోడ్డు పరిధిలో ఉన్న విద్యుత్ స్తంభాలు, చెట్లను తొలగించేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని, లేకుంటే ఈ మార్గంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వీటిపై విద్యుత్, హార్టికల్చర్ విభాగాల వారికి ఇదివరకే లేఖ రాసినట్టు ఏఈఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల సేవలు అభినందనీయం



సర్పంచ్ రాము ముదిరాజ్‌ను సన్మానిస్తున్న పీఏసీఎస్ వైస్ చైర్మన్ విజేందర్‌రెడ్డి

కందుకూరు. ఫిబ్రవరి 3 : ప్రజలకు సేవ చేస్తే వారి గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచి పోతారని పీఏసీఎస్ వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో సర్పంచ్‌లకు గౌరవం దక్కిందన్నారు. శనివారం మండల పరిధిలోని సరస్వతిగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గానికి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లేమూరు ఎంపీటీసీ మంచాల యాదయ్యతో కలిసి వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ 500 జనాభా ఉన్న గ్రామాలను పంచాయతీలుగా చేశారని, ఆ పంచాయతీలకు నిధులు కేటాయించి గౌరవించి అభివృద్ధికి నిధులను కేటాయించినట్లు తెలిపారు. కేసీఆర్ వల్లనే సర్పంచ్‌లకు గుర్తింపు వచ్చిందన్నారు. గ్రామాలకు సర్పంచ్‌లు చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. శ్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు, పల్లె పకృతి వనాలు, వన నర్సరీలు, ఇంటింటికీ చెత్త సేకరణ వంటి పనులు చేసిన ఘనత సర్పంచ్‌లకే దక్కుతందని అన్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు శ్రీశైలం,నవ్యశ్రీ,రాధిక,మల్లేశ్, మమత, కో ఆప్షన్ సభ్యులు పాండురంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి

చర్లపల్లి, ఫిబ్రవరి 3 : పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పేదల సంక్షేమానికి లయన్స్ క్లబ్‌లు కృషి చేస్తున్నాయని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ కట్టంగూర్ హరీశ్‌రెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కమలానగర్ స్ఫూర్తి వార్షికోత్సవాన్ని అధ్యక్షురాలు మల్కా రామాదేవితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతోపాటు అవసరమైన వారికి ఉచిత శస్త్ర చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. సేవా కార్యక్రమంలో భాగంగా కుట్టుమిషన్లు, ఇస్త్రీ పెట్టెలు, విద్యార్థులకు ఫీజు నిమిత్తం రూ.25వేలను అందజేశారు.

శ్రీసాయి కాలనీ ఫేజ్-2 సంక్షేమ సంఘం నూతన కమిటీ

హయత్‌నగర్, ఫిబ్రవరి 3 : హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని శ్రీసాయి కాలనీ ఫేజ్-2 నివాసితుల సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు శనివారం సంఘం సభ్యులు తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా పెద్దగోని శ్రీనివాసుగౌడ్, ఉపాధ్యక్షులుగా కేసరపు యాదయ్య చారి, భీమ్‌రెడ్డి సుధీర్‌రెడ్డి, ముఖ్య కార్యదర్శిగా లచ్చుమల్ల వెంకన్న, ప్రధాన సలహాదారులుగా పిడుగు శ్రీనివాస్ ముదిరాజ్, గార్లపాటి జంగారెడ్డి, సహాయ సెక్రటరీ బీవైఆర్ మూర్తి, ట్రెజరర్‌గా గద్దె హరీశ్, కమిటీ ముఖ్య సభ్యులుగా కంచర్ల శేఖర్‌రెడ్డి, కందిసేతు మాదవ్, నందివెలుగు వెంకట రామారావు, కుందేరు రాజారావు, బాసు పూర్ణచంద్రరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని హామీ నిచ్చారు.

బహుజన సమాజ్ పార్టీతోనే సమన్యాయం

శ్రీనివాస్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న పార్టీ అధ్యక్షుడు నర్సింహ

ఆర్కేపురం, జనవరి 3 : మహేశ్వరం నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త నిరంతరం కృషి చేయాలని మహేశ్వరం నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు నర్సింహ పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లో బహుజన సమాజ్ పార్టీ సమావేశం నియోజకవర్గ ఇన్‌చార్జి వత్తుల రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సరూర్‌నగర్ డివిజన్‌కు చెందిన తుముకుంట్ల శ్రీనివాస్‌ను నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీలోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ పార్టీని అన్ని విధాలుగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీవీఎఫ్ కన్వీనర్ రాజ్ కుమార్, మహేశ్వరం మండల అధ్యక్షుడు కట్టెల రాజశేఖర్, కందుకూర్ మండల అధ్యక్షుడు నవీన్, బీఎస్పీ నాయకులు నరేశ్, శ్రీనివాస్, గణేశ్, మురళి, రాజు తదితరులు ఉన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

ఉప్పల్, ఫిబ్రవరి 3 : మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. సీతారామకాలనీలో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీల్లో సీవరేజీ, స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులు పూర్తి చేసిన ప్రాంతాల్లో సీసీ రోడ్డు పనులు సత్వరమే పూర్తి చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్, నేతలు బన్నాల ప్రవీణ్, ఎదుల కొండల్‌రెడ్డి, కొకొండ జగన్, రామానుజం, బాలు, శ్యామ్, సీతారామకాలనీ అధ్యక్షుడు గూడూరు రమేశ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

చర్లపల్లి, ఫిబ్రవరి 3 : చర్లపల్లి డివిజన్ పరిధిలో పారిశుధ్య పనులను వేగవంతం చేయడంతోపాటు దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. రెడ్డి కాలనీలో పారిశుధ్య అధికారులు, సూపర్‌వైజర్ పరమేశ్‌తో కలిసి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని, కాలనీల్లో దోమలు వృద్ధి చెందకుండా నీరు నిల్వ లేకుండా చూడాలని ఆమె స్థానికులకు సూ చించారు. అనంతరం రైసింగ్ బర్డ్స్ ప్లే స్కూ ల్‌లో నిర్వహించిన కమ్యూనిటీ హెల్పేర్స్ ఎక్స్పో కార్యక్రమానికి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నా యకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, కనకరాజుగౌడ్, శ్రీకాంత్ యాదవ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

సవరణ
సాధారణ ప్రజానీకమంతటికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా తేదీ: 03-02-2024, నాడు "హెచ్చరిక ప్రకటన" అను ప్రచురితమైన దానిలో సివిల్ దావా ఓ.ఎస్.నెం. 768/2001 తప్పుగా ప్రచురితమైనది. కరెక్ట్ ఓ.ఎస్.నెం. 768/2011 కావున పైన తెలిపిన సవరణను సాధారణ ప్రజలందరు గ్రహించగలరు/ గమనించగలరు.
(D. VENKAT REDDY) Advocate
H.No.11-8-157/A, Road No.9,
Kranthi Nagar, Kothapet, Hyderabad
Cell: 9948097075.